# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 199 | హైదరాబాద్ | శనివారం | 02- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


# ఒక్క అంగుళం ని వదులుకోం

- సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం
- అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 1 ప్రజాక్షేత్రం:**

భారత్–చైనా సరిహద్దులో బలగాల ఉపసంహారణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన" అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్‌ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. "నేడు అభివృద్ధి మిగతా 2లో..

### ఉచితంగా ఇసుక ఇస్తున్న
# ఎన్డీయే ప్రభుత్వం

- నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు
- మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం
- డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం
- అమరావతిని పట్టాలకు ఎక్కించాం.. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం
- ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు




**శ్రీకాకుళం,నవంబర్1ప్రజాక్షేత్రం:**

ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ మిగతా 2లో...

# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

- ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే
- బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 1ప్రజాక్షేత్రం:**



భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి మిగతా 2లో...

### మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను
# అమలు చేయడం లేదు

- గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే
- మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు




# 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,నవంబర్1ప్రజాక్షేత్రం:**



తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని మిగతా 2లో...

# ప్రజల్లో కాంగ్రెస్ పభుత్వంపై వ్యతిరేకత

- రైతులను నట్టేట ముంచి .. డైవర్షన్ పాలిటిక్స్
- వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన
- అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్




### టిజి ఆర్టీసీ మరో
# కీలక నిర్ణయం

- కార్గో సేవల విస్తరణపై దృష్టి
- పార్శిళ్లు నేరుగా ఇంటికి చేర్చనున్నట్లు ప్రకటన




# జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

- చేవెళ్ల ఎక్సైజ్ విచారణకు రాజ్‌పాకాల హాజరు



**హైదరాబాద్,నవంబర్1ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో కాకరేపిన జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో కీలక నిందితులైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిలను శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. రాజ్ మిగతా 2లో..

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 02 నవంబర్ 2024

# ప్రజల్లో కాంగ్రెస్ పభుత్వంపై వ్యతిరేకత

**హైదరాబాద్,నవంబర్1(ప్రజాక్షేత్రం:**

ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు.

అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజిబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 'పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకి మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు.నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని చెప్పారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు. కానీ మూసీ లూటిఫీకేషన్‌కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ది అవినీతి స్కాం అవుతుంది. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది. ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదు. కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్ధయగా దోచుకున్నదని కెటిఆర్ దుయ్యబటటారు.

## మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

**న్యూఢిల్లీ, నవంబర్ 1(ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చింది. అయితే, గ్యారెంటీల పేరుతో ఆకర్షించి ఓట్లు వేయించుకున్న ఆ పార్టీ ఇప్పుడు ఉచిత పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన నెల రోజులకే ఆడంబరంగా ప్రారంభించిన ఉచిత బస్సు పథకానికి ఏడాదిన్నరకే మంగళం పాడేందుకు సిద్ధమైంది. ఈ పథకాన్ని నిలిపేసేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో సైతం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో హస్తం పార్టీ విఫలమవుతోందని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీలపై కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

## 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

మెదటిపేజీ తరువాయి

విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచి న చార్జీలు అందుకుబోతున్న విద్యార్థు లందరి కీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యా నించారు.ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

## టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్,నవంబర్1(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయంచింది. దీపావళి పండగ సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసూల్ చేస్తామని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకం అమలు చేస్తుంది. ఈ పథకం వల్ల సంస్థకు నష్టం వస్తుందనే ప్రచారం ఉన్నా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో సంస్థ వివిధ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులోభాగంగా పార్సిళ్లను హోమ్ డెలివరీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే వివిధ ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో నగరానికి చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే వారు.. 040 69440000, టోల్ ఫ్రీ నెంబర్ 8008432929, 040-30102829 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల ఆ యా మార్గాల్లో రాత్రి వేళ్లలో బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని వివరిస్తున్నారు.

## ఒక్క అంగుళం ని వదులుకోం

మెదటిపేజీ తరువాయి

చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు" అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

మెదటిపేజీ తరువాయి

దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్,నవంబర్1(ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో శుక్రవారం భారీగా డ్రగ్స్ పట్టు బడ్డాయి. దాదాపు రూ.7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేశారు. గురువారం దీపావళి పండుగ రోజు బ్యాంకాక్ నుండి డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతోందని ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఐ అధికారులకు సమాచారం అందించారు. ఇంజలిజెన్స్ సూచన మేరకు అప్రమత్తమైన డీఆర్ఐ అధికారులు ఎయిర్ పోర్టులో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో వారిని అడ్డుకుని అధికారులు సోదాలు చేశారు. వారి చెక్-ఇన్ లగేజీని తనిఖీ చేయగా.. 13 ప్యాకెట్లలో గంజాయికి సంబంధించిన హైడ్రోపోనిక్ డ్రగ్స్?ను గుర్తించారు. నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్?ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ స్లగ్మింగ్ చేస్తోన్న ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

## ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

మెదటిపేజీ తరువాయి

పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం' అని చంద్రబాబు వివరించారు.ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇకపోతే పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురంలో లబ్ధిదారులుకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్దిదారుడి వంటింట్లోకి వెళ్లి సీఎం చంద్రబాబు గ్యాస్ స్టవ్ వెలిగించి.. టీ పెట్టారు. ఆ తర్వాత ఆ టీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనోహార్, కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి సీఎం చంద్రబాబు తాగారు. మరోవైపు సీఎం చంద్రబాబు తన నివాసానికి వచ్చి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సిలిండర్ అందజేయడం పట్ల లబ్దిదారుడి కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని ప్రారంభించారు.

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

మెదటిపేజీ తరువాయి

పాకాల ఇంట్లో జరిగిన పార్టీలో డ్రగ్స్ కోణాలపై అరా తీస్తున్న పోలీసులు.. మరోవైపు విజయ్ మద్దూరి ఫోన్?కు సంబంధించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇది వరకే మోకిలా పోలీసులు రాజ్ పాకాలను, విజయ్ మద్దూరి విడివిడిగా దర్యాప్తు చేశారు. దీనికి కొనసాగింపుగా శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ పరిధిలో అక్టోబర్ 26న కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌లో పార్టీ జరిగింది. అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతో పాటు ఫారిన్‌లిక్కర్ వాడినందుకు ఎక్సైజ్ యాక్ట్ కింద కూడా కేసుల్‌చేశారు. ఫామ్ హౌస్‌లో నిర్వహించిన సోదాల్లో 12 ఫారిన్ లిక్కర్ బాటిల్స్.. ఢిల్లీ, మహారాష్ట్రకు చెందిన రెండు నాన్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్.. 11 కేఎఫ్ బీర్లు.. 7.35 లీటర్లు టీజీ ఐఎంఎఫ్ఎల్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెద్ద మొత్తంలో క్యాసినో కాయిన్స్, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. పార్టీలో 22 మంది పురుషులు,18 మంది మహిళలతో పాటు ఐదుగురు పిల్లలున్నట్టు పోలీసులు గుర్తించారు. 22 మందికి డ్రగ్స్‌ర్యాపిడ్ టెస్టులు చేయగా ప్రముఖ వ్యాపారి విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణయింది. ఎన్‌డీపీఎస్‌యాక్ట్ కింద కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల (50), విజయ్ మద్దూరి (55), ఫామ్ హౌస్‌మేనేజర్ కార్తీక్?(30)పై మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా రాజ్‌పాకాల, ఏ2గా విజయ్‌మద్దూరి, ఏ3గా కార్తీక్?ను చేర్చారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాల స్వయాన కేటీఆర్ బామ్మర్ది కావడంతో జన్వాడ ఫామ్ హౌస్ కేసు పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ ముమ్మరం చేశారు.

## తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారిన అఘోరి ఇష్యూ

**మంచిర్యాల నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):**



గత కొన్ని రోజులుగా తెలంగాణలో అఘోరి అలియాస్ శ్రీనివాస్ విషయం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఇప్పుడు అఘోరి వీడియోలు వైరల్ అవుతున్నాయి. దీంతో అఘోరి ఇంటి దగ్గర హైటెన్షన్ నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలం కుశ్నపల్లిలో అఘోరి అలియాస్ శ్రీనివాస్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఆత్మార్పణం చేసుకుంటానని అఘోరి ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కుటుంబ సభ్యుల సంరక్షణలో ఉంచి పోలీసులు రెండంచెల బందోబస్తు నిర్వహిస్తున్నారు. అఘోరిని చూడటానికి పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.

## వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలి

- గుంటూరులో 26న మాల మహా గర్జన
- అఖిల భారత మాల సంఘాల జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్



**విశాఖపట్నం, నవంబర్ 1(ప్రజాక్షేత్రం):**

రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాల మహాగర్జన నిర్వహిస్తున్నట్టు అఖిల భారత మాల సంఘాల జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ చెప్పారు. విశాఖలో జరిగిన మీడియా సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల మాల సంఘాల ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. గుంటూరులో నాగార్జున యూనివర్సిటీ ఎదురు బైబిల్ మిషన్ మైదానంలో ఈ నెల 26వ తేదీన మాల మహా గర్జన జరుగుతుందన్నారు. మాలల సామాజిక స్పందన ప్రభుత్వానికి తెలియచేప్పాలన్నదే గర్జన లక్ష్యం అన్నారు. సుప్రీం కోర్టు నిర్ణయాన్ని అనుసరించి వర్గీకరణ చట్టాన్ని ప్రభుత్వం చేయరాదని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ శాసనం కాదని శాసన సభ మాత్రమే శాసనం చేయాలన్నారు. సుప్రీం కోర్టు తన అభిప్రాయాన్ని వెల్లడించిందని దాన్ని చట్టం చేయమని ఆర్డర్ ఇచ్చే అధికారం సుప్రీం కోర్టుకు లేదన్నారు. సుప్రీం కోర్టు గతంలో ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు.

## స్టీల్ ప్లాంట్ రక్షణకై త్యాగలకైనా సిద్ధం :- AIYF

- 'విశాఖ ఉక్కు కోసం యువత పోరాడాలి'




**విశాఖపట్నం, నవంబర్ 1(ప్రజాక్షేత్రం):**

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని కోరుతూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సదస్సును అల్లూరి విజ్ఞానం కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా AIYF రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థి, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉధృతమైన ఆందోళనతో స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పోరాడుదామని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కోసం విద్యార్థి యువజన సంఘాలు ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాలు AISF, AIYF, SFI, DFI, PDSO, విద్యార్థి యువజన విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సింహాచలంలో ఘనంగా దీపావళి వేడుకలు

- అప్పన్న తొలి పావంచ వద్ద పూజల్లో పాల్గొన్న గంట్ల

**సింహాచలం, నవంబర్ 1(ప్రజాక్షేత్రం):**



సింహాచలం దేవస్థానం కొండ దిగువన తొలి పావంచ వద్ద దీపావళి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్వామి పాదాల చెంత స్థానిక ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తొలిపావంచ వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ప్రతీ యేటా స్వామి వారి పాదాలు చెంత దీపాలు వెలిగించి వేడుకల్లో పాల్గొని పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దేశం లో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండటంతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా సుఖంగా, ఆరోగ్యంగా ఉండాలని దేవునికి పూజలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగానే స్థానిక ప్రజలతో కలిసి బాణాసంచా కాల్చి సందడి చేశారు.

## పత్తి పంటకు 10వేలు ధర ఇవ్వాలి

- అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం ప్రజాక్షేత్రం న్యూస్ నవంబర్ 1**

రైతులు ప్రధానంగా పండించే పత్తి పంట క్వింటాకు 10వేలు ధర ఇవ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రుగొండ మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు దిగుబడి తగ్గిందని, పెట్టుబడులు పెట్టిన రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

# జెట్ స్పీడ్‌లో ఆంధ్రా అభివృద్ధి

- తరలిపోయిన పెట్టుబడులు తిరిగి వస్తున్నాయ్
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**బివిశాఖపట్నం, నవంబర్ 1(ప్రజాక్షేత్రం):**

అయిదేళ్ల వైసీపీ పాలనలో కుదేలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు అయిదు నెలల్లో జెట్ స్పీడ్ లో అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ కు వచ్చే నెలలో శంకుస్థాపన జరగనుందని, గత ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ కార్యాలయానికి కనీసం స్థలాన్ని సైతం కేటాయించలేదని విమర్శించారు. ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో రూ.75 వేల కోట్లతో రైల్వే పనులు జరుగుతున్నాయని, అమరావతి పనుల కోసం మొదటిదశలో రూ.28,250 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. పోలవరాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని చెప్పారు. జగన్ వల్ల రాష్ట్రం నుంచి తరలిపోయిన లులు గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి అనేక పెట్టుబడులు తిరిగి వస్తున్నాయన్నారు.

### భోగాపురం ఎయిర్ పోర్టుకు సమాంతర రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు

2026 జూన్ నుంచి అందుబాటులోకి రానున్న భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జిలు సమాంతరంగా నిర్మించాల్సి ఉందని గంటా తెలిపారు. ఈ విషయాన్ని శనివారం నగరానికి రానున్న సీఎం చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి పి.నారాయణ దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు. మెట్రో నిర్మాణ ప్రతిపాదనలు కూడా ఆ సమయానికి ఒక కొలిక్కి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖలో 10 వేల మందికి ఉపాధి కలిగించేలా టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రూ.70 వేల కోట్లతో 73 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో ఆర్సెలాల్ మిట్టల్, నిప్పన్ స్టీల్స్ (జపాన్) సంయుక్త భాగస్వామ్యంలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ మొదటిదశ 2029 కి పూర్తవుతుందని, ఈ ప్లాంట్ 20 వేల మందికి ఉపాధి కలిగించనుందని తెలిపారు. ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖపట్నం ముఖచిత్రం మారిపోతుందని తెలిపాను.

### కేసుల్లో పూలన్ దేవి లాంటి వారితో పోటీ పడుతున్న జగన్

47 కేసులతో పూలన్ దేవి లాంటి వారితో జగన్మోహన్ రెడ్డి పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సీఎం కాకముందు ముందు 2004లో కేవలం రూ.10 లక్షల ఐటీ రిటర్న్ లు వేసిన జగన్ 2009 నాటికి రూ.379 కోట్ల రిటర్న్ దాఖలు చేసే స్థాయికి ఏవిధంగా వెళ్లారని నిలదీశారు. రూ.500 కోట్లు ఖర్చు చేసి తన సొంత అవసరాలకు తప్ప వేరే దానికి వాడే అవకాశం లేకుండా రుషికొండ ప్యాలెస్ ను డిజైన్ చేసుకున్నారని ధ్వజమెత్తారు. రుషికొండ ప్యాలెస్ దేనికి వాడాలనేది ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు.

### జగన్ కు రాజకీయ పార్టీ నడిపే అర్హత లేదు

ఆస్తుల కోసం తల్లి, చెల్లిపై కోర్టులో కేసులు వేసిన జగన్మోహన్ రెడ్డి నైజం తల్లి వై.ఎస్.విజయమ్మ లేఖతో బహిర్గతమైందని తెలిపారు. రాజకీయంగా విభేదించిందనే అక్కసుతో, అంతకు ముందు రాసిచ్చిన గిఫ్ట్ డీడ్ రద్దు చేస్తానని చెల్లిని బెదిరించడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. శుభలేఖ ఇవ్వడానికి షర్మిల పసుపు చీర కట్టుకుని వెళ్లడంపై వైసీపీ నేతల వ్యాఖ్యలు శోచనీయమని తెలిపారు. వైసీపీ పూర్తిగా మునిగిపోయిన పడవ అని, బాలినేని, మోపిదేవి వంటి సీనియర్ నాయకులు ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేయడమే తార్కాణమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను లాభాల బాటలో నడిపించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, నొడగల అప్పారావు, రామవరం సర్పంచ్ రాజు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాయకరావుపేట పట్టణంలో పంచాయితీ రాజ్ ప్రభుత్వ గెస్ట్ హౌస్ వద్ద ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీని ప్రారంభించిన హెూం మంత్రి వంగలపూడి అనిత

- హెూం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్

**పాయకరావుపేట, నవంబర్ 1(ప్రజాక్షేత్రం):**



ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం-మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం ప్రధాని మోదీ,సిఎం చంద్రబాబు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కు ధన్య వాదాలు గత ఐదు సంవత్సరాలగా గ్యాస్ పొయ్య వెలిగించాలి అంటే మహిళలు భయపడేవారు గతం లో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి-ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు అప్పటిలో మహిళల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు దీపం పథకం ప్రవేశ పెట్టారు ఇప్పుడు మరల దీపం-2 పథకం ప్రవేశపేట్టి,మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం రాష్ట్ర ఖజనాలో ప్రస్తుతం డబ్బులు జీరో త్వరలో పాయకరావుపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తాం పాయకరావుపేట నియోజకవర్గం లో మేము వేసిన రోడ్లు తప్ప-ఒక్క రోడ్డు వేయలేదు త్వరలో పాయక రావుపేటలో డబుల్ రోడ్డు వేస్తాం పాయకరావుపేటకు ఒక గుర్తింపు తీసుకువస్తాం వైసిపి పాలనలో గ్రామ సర్పంచ్ లకు చేతులకు సంకేళ్ళు వేసారు ఎన్డీయే ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి.

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన హెూం మంత్రి వంగలపూడి అనిత

అధికారుల్లో ఇంకా పాత వాసన బాగా ఉంది అధికారులు నిర్లిప్తత వీడండి నేను ఎక్కడ ఉన్నా-ఏ అధికారి ఎలా పని చేస్తున్నారో డేటా ఉంటుంది నేను ఎప్పుడు అధికారులను సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోలేదు అలాంటి పరిస్థితిని తీసుకు రాకండి అధికారులు తప్పు చెస్తే ఉపేక్షించేంది లేదు ఎవ్వరైనా అధి కారులు అవినీతి చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అమరవీరుల వారోత్సవాలు

**భద్రాద్రి ప్రజాక్షేత్రం:**



01-11-2024 శుక్రవారం రోజున భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామంలో జెండాను ఆవిష్కరించిన కారం రాజులు ఈ అమరవీరుల సంస్మరణ సభ ధర్మల శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ అమరవీరుల వారోత్సవాల సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, ముక్తి కోసం పోరాడినా అమర వీరులను తలుసుకుంటు పిడిత, తడిత ప్రజల కోసం పోరాడి భారత విప్ల ఉద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవ యోధులకు జోహార్లు చెపుతూ ఈ దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని పరిపూర్తి చేసి తద్వారా సోషలిస్టు విప్లవాన్ని విజయ వంతం చేయటం ద్వారానే ఆ వీరులకు నిజం మైన వారుసులు గా నిలబడమని వారు తెలియజేస్తు ఇంకా వారు మాట్లాడుతూ



అలాగే ఇప్పుడు అధికారంలో ఉన్నట్టు వంటి రేవంత్ రెడ్డి నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చినారు. ఇచ్చిన హామీలు ప్రకారం పోడు భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలి . స్థానిక గిరిజనులకు, వలస ఆదివాసీలకు, ఇతర పేదలకు అందరికీ పోడు భూములకు పట్టా పాస్ బుక్స్ లు ఇవ్వాలి. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు అందరికీ ఇవ్వాలని అలాగే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీలు చేయాలి. కొత్త రుణాలు ఇవ్వాలని వారు మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండలం నాయకులు పండ ముత్యాలు కుంజా అర్జున్ కారం మల్లేష్ సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా గ్రామ నాయకులు కాక బాబు ధర్మల రాంబాబు జెడ్డి నారాయణ కొర్రి రాజు పెడకం లక్ష్మడు కారం అర్జున్ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణలో పెరిగిన ధరలుకు హర్షం వ్యక్తం చేస్తున్న పామాయిల్ రైతులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం ప్రజాక్షేత్రం న్యూస్ నవంబర్ 1 :**



తెలంగాణాలో పామాయిల్ సాగు సిరులు కురిపిస్తుంది. మరో సారి పామాయిల్ గెలల ధర పెరిగింది. అక్టోబర్ నెలకు గానూ పామాయిల్ టన్నుకు 2101 రూపాయలు పెరిగినట్టు ఆయుర్వేద ప్రకటించింది. దీంతో పామాయిల్ టన్ను ధర రూ. 19144 లకు చేరింది. దీంతో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు గారి కి ధన్యవాదాలు తెలుపుతూ పామాయిల్ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖలో ఘన స్వాగతం

- పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు



**విశాఖపట్నం, నవంబర్ 01(ప్రజాక్షేత్రం):-**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విశాఖపట్టణం ఎయిర్ పోర్టులో రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం వాయు మార్గం ద్వారా విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి 11:20 గంటలకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీసీపీ డి. మేరీ ప్రశాంతి, ఆర్డీవో పి. శ్రీలేఖ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా 11:35 గంటలకు ఎయిర్ పోర్టు నుంచి ముఖ్యమంత్రి శ్రీకాకుళం పయనమయ్యారు.

## రైతుల నుండి ధాన్యం తొందరగా కొనుగోలు చెయ్యాలి దౌల్తాబాద్ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ (అజ్జు)

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 1 (ప్రజాక్షేత్రం)**



ప్రారంభోత్సవాలు కొబ్బరికాయలు కొట్టడమేనా..ఐకెపి పిఎసిఎస్ సెంట్రర్లలో కుప్పలు కుప్పలుగా ధాన్యపురాసులు పేరుకపోయి అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఉంది ప్రభుత్వం అధికార యంత్రాంగం.. చూస్తూ ఊకుంటున్నారు అని మండిపడ్డారుఅక్టోబర్ 10 నుండి రాష్ట్రంలో పంట కోతలు మొదలై రైతులు రోడ్ల పైన బండలపైన ఐకెపి సెంటర్ల దగ్గర కాంటాల కోసం ఎదురు చూస్తూ ఉంటే కేవలం ప్రారంభోత్సవాలు కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకుంటున్నారు కానీ ఆ ధాన్యం తరలించడం కోసం ఒక పాలసీ విధివిధానాలు రూపొందించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు, అని. దుయ్యబట్టారుబోనస్ బోగస్ అని తేలిపోయింది ఇకనైనా వెంటనే ధాన్యం తరలింపు పైన దృష్టి పెట్టి సకాలంలో ధాన్యం తరలిస్తే ఆ రైతులకు మేలు జరుగుతుందని అకాల వర్షంతో రోడ్లపై కుప్పలు కుప్పలు పోసి ప్రభుత్వం కొనుగోలు గురించి రైతులు ఎదురుచూస్తున్నారని మండిపడ్డారు లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తానని, తెలియజేశారు ప్రభుత్వంలోకి రాకముందు రైతు ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం భవ్యమా అని మండిపడ్డారు

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 02 నవంబర్ 2024

# వికారాబాద్‌లో సంచలనం సృష్టించిన మణప్పురం కేసు నిందితుడి అరెస్ట్

## -జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి,ఎస్పీ.

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

ఇటీవల వికారాబాద్ పట్టణం లో మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ లో భారీ దొంగతనం జరిగి సంచలనం సృష్టించిన కేసులోని నిందితుడిని కర్ణాటక రాష్ట్రం లోని ఔరద్ తాలూకా లోని నారాయణపూర్ గ్రామం లో అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఇట్టి కేసు యొక్క వివరలలోకి వెళితే 19.10.2024 రోజున వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు మణప్పురం రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ నుండి వికారాబాద్ పట్టణం లోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ నందు ఆడిటర్ తన టీం సభ్యులతో కలసి 16.10.2024 రోజున అడిట్ చేయగా ఒక బంగారం ప్యాకెట్ తక్కువ వస్తుంది అని నాకు ఫోన్ చేసి తెలపగా నేను 17.10.2024 రోజున వికారాబాద్ బ్రాంచ్ కి రాగ వికారాబాద్ బ్రాంచ్ లో మేనేజర్ విశాల్ లేకపోవడం తో అతనికి ఫోన్ చేయగా విశాల్ ఫోన్ లేపకపోవడంతో అనుమానం వచ్చి స్ట్రాంగ్ రూమ్ తెరచి ఆడిటర్ మరియు ఇతర సభ్యులతో కలసి అడిట్ నిర్వహించగా మొత్తం 63 బంగారం నగల ప్యాకెట్ లు కనిపించడం లేదు. వీటి మొత్తం బరువు సుమారు 2944.226 గ్రాములు, సుమారు వాటి విలువ 2,10,80,290 రూపాయలు ఉంటుంది. వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ విశాల్ తన కంపెనీకి నమ్మకద్రోహం చేసి, మోసపూరితంగా బంగారు నగల దొంగతనం చేసినాడు. అతనికి వికారాబాద్ మణప్పురం ఉద్యోగులు అయిన జూనియర్ అసిస్టెంట్ లు శివప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆడిటర్ రాజకుమార్ లు సహకరించారు అని ఫిర్యాదు రాగ వికారాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు వెంటనే వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వికారాబాద్ డీస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీసీస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య ఆధ్వర్యంలలో ప్రత్యేక బృందలను ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించి నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం ఎ1 నిందితుడు విశాల్ ను తన స్వగ్రామం నారాయణపూర్ గ్రామం లో అరెస్టు చేసి వికారాబాద్ డిఎస్పి గారి ముందు హాజరుపర్చడం జరిగింది. నేరం చేసిన విధానం నేరస్థుని వివరాల లోకి వెళితే నేరస్థుడు విశాల్ జులై 2023 నుండి వికారాబాద్ మణప్పురం బ్రాంచ్ నందు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మణప్పురం గోల్డ్ లోన్ కంపనీ నిబందనల ప్రకారం ఈ కంపనిలో గోల్డ్ లోన్ తీసుకోవాలంటే ఆధార్ కార్డ్, పాన్ కార్డ్,మొబైల్ నెంబర్ మరియు బంగారం తీసుకొని బ్రాంచ్ కి వెళ్ళాలి ఆన్లైన్ కస్టమర్ వివరాలు నమోదు చేసి కస్టమర్ ఐడి అయిన తర్వాత బంగారం యొక్క నాణ్యతా ను పరిశీలించి ఒక గ్రామ్ ప్లేడ్జ్ విలువ 5,000 రూపాయలు వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. ఒక సారి ఒక కస్టమర్ ఐడి నమోదు అయిన తర్వాత ఆ కస్టమర్ మళ్ళీ గోల్డ్ లోన్ తీసుకోవాలంటే బంగారం తప్ప ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేదు. ఎన్ని సార్లు అయిన బంగారాన్ని పెట్టుకోవచ్చు. మరియు తమ బిజినెస్ కొరకు ప్రతి రోజు ఒక లోన్ తప్పకుండా చేయాలని కంపెనీ నిబంధనల ప్రకారము దానిని తన అవసరాల కోశము %ఎత్తుఅఎష్ట్ర ష్ట్రముఃం% అయోనా మనప్పురం మేనేజర్ విశాల్ వియోగించుకొని మేనేజ్మెంట్ యొక్క డబ్బును నకిలీ లోన్లు ద్వారా నగదు రూపములో తీసుకొని ఖజేయాలని పన్నాగం పన్ని తన క్రింది స్థాయి సిబ్బందిని తను నిజాయితీ పరుడిగా నమ్మించి మొత్తం 20 మంది కస్టమర్ల పైన 63



నకిలీ ఇన్ వెంటరీ ఐడిలు నమోదు చేసి మొత్తం 1 కోటి 24 లక్షల రూపాయలు బ్రాంచ్ నుండి ఖజేయడం జరిగింది. పై అధికారులు ఆడిట్ కు వచ్చే సమయం లో నిందితుడు ఏ ఏ ఐడికలలో ఆడిట్ జరుగుతుందో అట్టి ఐడింల సమాచారం ముందుగానే తెల్సుకోని అ ఐడి లలో సరిపడా బంగారాన్ని చెకింగ్ సమయములో పెట్టేవాడు.ఈ విధంగా బంగారాన్ని తాను చేసిన నకిలీ ఐడి లు గుర్తు పట్టకుండా తయారు చేసి చూపించే వాడు. ఈ విధంగా డబ్బులు తీసుకొని కోట్లు సంపాదించాలని దురాశతో బెట్టింగ్ పెట్టడం జరిగింది. ఇందులో కొంత డబ్బు తన సొంతనికి కూడా వాడుకోవడం జరిగింది. కస్టమర్ల కుదువ పెట్టిన బంగారం ప్యాకెట్ల నుండి 5 ప్యాకెట్లు దొంగతనం చేసి పారిపోగా నమ్మదగిన సమాచారం నిందితున్ని వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి 5 బంగారం ప్యాకెట్లు లోని 83గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల డబ్బులను రికవరీ చేయడం జరిగింది.2944.226 గ్రాములు బంగారాని కి సంబంధించిన కేసు అవ్వడం వలన ఇట్టి కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఫిర్యాదు రాగానే కేసు క్రైమ్ నెంబర్ 383/2024,బన్స్ సెక్షన్లు 303(2), 316(5), 318(4)ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగింది.నేరస్థునికి సహకరించిన వారిపైన , ఆడిట్ నిర్వహించిన వారిపైన , విజిలెన్స్ టీమ్, క్రికెట్ బెట్టింగ్ నిర్వహాకులపైనా దర్యాప్తు కొనసాగడం జరుగు తుంది. అలాగే మునప్పురం లో గల కస్టమర్స్ యొక్క ఏ బంగారము దొంగలించ బడలేదు . మునప్పురం లో గల ఏ కస్టమర్ కూడా దిగులు చెందనవసరము లేదు అని కె .నారాయణరెడ్డి ఐపీఎస్ తెలియజేయడమైనది. ఇట్టి కేసులో పని చేసిన వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాములు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సాధన మల్టి స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిభిరం



వికారాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శుక్రవారం సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మేఘ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలకు, ఉచిత%శీ%గా బీపీ, షుగర్, రక్త పరీక్షలతో పాటు ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి రామస్వామి మాట్లాడుతూ పరిగి మండల కేంద్రంలోని సాధన మల్టీస్పెషల్టి ఆసుపత్రి 24 గంటలు అందుబాటులో ఉంటదన్నారు. ఇకనుంచి హైదరాబాద్ కు వెళ్లి వైద్యం చేపించుకోవాల్సిన అవసరం లేదు అన్నారు. పేద ప్రజలకు ఇలాంటి ఉచిత కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకారం అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అన్వార్,గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య, సత్యయ్య, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన శంకర్ పల్లి బీజేవైఎం నాయకులు




మొయినాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను కలిసి ప్రత్యేకంగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బట్టు రాజమల్లేష్ ఈ కార్యక్రమంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్రం ప్రధాన కార్యదర్శి కుండే గణేష్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బట్టు రాజమల్లేష్, శంకర్ పల్లి మండల బీజేవైఎం అధ్యక్షులు హర్ష నాయక్, మొయినాబాద్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి చేగురి ఎల్లేష్ గౌడ్, జగపతి, మరియు శంకర్, శ్రావణ్, దినేష్,రాజశేఖర్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.7కోట్ల విలువ గల డ్రగ్స్ స్వాధీనం

శంషాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):



రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ ఏ అధికారులు రూ.7 కోట్ల విలువ చేసే 7.096 కిలోల డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ ను హైడ్రోపోనిక్ గంజాయిగా గుర్తించారు. డ్రగ్స్ కు సంబంధించి బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరిని అరెస్టు చేశారు. వీరిద్దరి లగేజ్ ని తనిఖీ చేసిన సమయంలో అనుమానం వచ్చిన అధికారులు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. 13 కెల్లాగ్స్ ప్యాకెట్లలో ఈ డ్రగ్స్ గుర్తించారు. నిందితులపై 1985 ఎన్ డి పిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కని కలిసిన భీమ్‌భరత్

చేవెళ్ల నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) తెలంగాణ ప్రజా భవన్ లోని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య, రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, భాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు భిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు.



## పేద గిరిజన బిడ్డ సభావత్ సంగీతకి ఎంబిబిఎస్ చదువుకు 64000 ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందిన సంగీత
- అమ్మమ్మ వాళ్ల ఇంట్లో ఉండి చదువుకున్న అమ్మాయి

వికారాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా చౌడపల్లి మండలం కొత్తపల్లి తాండ కి చెందిన సబావత్ సంగీత తండ్రి ధౌర్య అమ్మ నాన్న లు ఇద్దరు కూలీ పనులకు వెళ్తారు అమ్మమ్మ ఇంట్లో ఉంది చదువుకొని ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి బాగాలేక ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్ననాకు తీన్మార్ మల్లన్న గుర్తు వచ్చి తన ఆఫీస్ కి వచ్చానాని అన్న నాకు 64 వేల రూపాయల చెక్ ఇచ్చి నన్ను ఆదుకున్నాడని క్యూ న్యూస్ అధినేత



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎల్లప్పుడూ మీరు ఇలాగే నాలాంటి చదువుకుని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవాలని ఆదుకుంటూ హెల్ప్ చేయాలని కోరుకుంటున్నా నేను కూడా మంచి డాక్టర్ అయ్యాక పది మంది కి హెల్ప్ చేస్తా అని సంగీత చెప్పారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ

రాజేంద్రనగర్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని గురు స్వామి సి. రాజేందర్ గౌడ్ తెలిపారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నవంబర్ ఒకటో తేదీ నుండి డిసెంబర్ 14 తారీకు వరకు ఉండనున్నదని గురుస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి కుంట్లూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, గురు




స్వాములు బాలరాజు, శ్రీనివాస్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## సుందీకరణ కాదు.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు

- దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతున్న ఎన్జీవోస్

హైదరాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

మూసీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది మూసీ పునరుజ్జీనం ప్రాజెక్టుకాదని, ఓ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు అని పలు స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ సంస్థలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 100 మంది పర్యావరణ వేత్తలు, మాజీ ప్రొఫెసర్లు, లాయర్లు, తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమానికి సిద్దమవుతున్నట్టు నేషనల్ అలయెన్స్ ఆఫ్ పీపుల్స్ మూ మెంట్స్ (ఎన్ ఎ పి ఎమ్) తెలంగాణ ప్రతినిధి జాన్ మైకెల్ తెలిపారు. మూసీ పునరుజ్జీనం ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్, పునరావాస పాలసీ లేకుండా ఆక్రమణల పేరుతో ప్రజలను ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. మూసీలోకి వస్తున్న మురుగునీటి, చెత్త చెదారం, రసాయన పరిశ్రమల నుంచి వస్తున్న కెమికల్స్ ను రాకుం



డా చేయాల్సిన ప్రభుత్వం గోదావరి నీళ్లు పారిస్తే క్లీన్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. మూసీకి సంబంధించిన ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై ప్రజలకు అవగాహన కల్పించకుండా 100 మీటర్ల లోపు ఉన్న ఇండ్లను కూడ తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. మూసీ పునరుజ్జీనం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

### ముఖ్యమంత్రి శాసనసభ స్పీకర్ జిల్లాలో

## మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం



వికారాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా వికారాబాద్ జిల్లా పరిధిలోని దోమ మండల కేంద్రంలో మైనర్ అమ్మాయి మీద మైనర్ అబ్బాయిలు సామూహిక అత్యాచారం చేయడం జరిగింది ఈ ఘటనకు సంబంధించి పూర్వపారాలు పోలీసులు విచారించి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం వికారాబాద్ జిల్లా కమిటీ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి హెూం మంత్రి మరియు రాష్ట్ర శాసనసభ స్పీకర్ జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ%శీ% పాఠశాలలో కళాశాలలో అమ్మాయిల ఆబ్బెలకు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్తులో అత్యాచారలు హత్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది కావున ఇలాంటి ఘటనలు కాకుండా చూడాలని కూడా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న ఆ కుటుంబానికి పోలీసులు ప్రభుత్వం రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, నవీన్ కుమార్, నాయకులు శ్రీను, నాయక్ అక్బర్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు..

# పేకాట స్థావరాలపై దాడి

- 15 మందిపై కేసులు



మాక్లూర్ నవంబర్ 1 (ప్రజాక్షేత్రం )

మాక్లూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాలలో శుక్రవారం పేకాట ఆడుతున్నట్లు పక్క సమాచారం మేరకు స్థానిక ఎస్.ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ సమయంలో పేకాట ఆడుతున్న 4 కేసుల్లో 15 మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 15,040 రూ"ను స్వాధీనం చేసినట్లు ఎస్. ఐ తెలిపారు.

## భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నవపేట్ నూతన మండల కమిటీ.




నవపేట్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా నవపేట్ మండల కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నవపేట్ మండల నూతన కమిటీ పదిమందితో ఎన్నుకోవడం జరిగింది. నవపేట్ మండల అధ్యక్షుడిగా బద్రీనాథ్ కార్యదర్శిగా జస్వంత్ ఉపాధ్యక్షుడిగా చారి సహాయ కార్యదర్శిగా మహమ్మ ద్ నవపేట్ మండలంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ విడుదల చేయాలి ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు నిర్మించాలి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి నవపేట్ నుండి వికారాబాద్ వచ్చే విద్యార్థులకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నవపేట్ మండల అధ్యక్షుడు బద్రీనాథ్ కార్యదర్శి జశ్వంత్ మండల కమిటీ సభ్యులు సాయి ప్రవీణ్ చారి కార్తీక్ సిద్ధార్థ మణికంఠ చారి విద్యార్థులు తదితర పాల్గొన్నారు..

### త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి..

## ఎమ్మెల్యే ఏలేటి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):




త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి వస్తాదని బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు నెలల నుంచి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. కేరళ వెళ్లినా కూడా రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. అక్కడ దూరం నుంచి చూసి వచ్చాడు తప్పా కలువలేదన్నారు. మూసీ ప్రాజెక్టు వ్యయంను మూడు రెట్లు పెంచిన తరువాత అవినీతి ఉందని బైట పడింది.. అందుకోసమే ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణిని సీనియర్ మంత్రులు ఒప్పుకోవడం లేదని, జూన్ నుంచి డిసెంబర్ లోపు తెలంగాణలో కొత్త ముఖ్యమంత్రి రావడం ఖాయమన్నారు. తాను రీసెర్చ్ చేస్తేనే మాట్లాడుతానని స్పష్టం చేశారు. మహేశ్వర్ రెడ్డి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## వికారాబాద్ మణప్పురం గోల్డ్‌లోన్ దొంగ అరెస్ట్

- వికారాబాద్ మణప్పురం గోల్డ్ లోన్ బ్రాంచ్‌లో తన బంధువులు... స్నేహితుల పేరుతో ఫేక్ ఐడిలు సృష్టించిలోన్ తీసుకున్నట్లుగా తన ఖాతాలోకి మేనేజర్ విశాల్ డబ్బు పంపుకున్నాడు. మొత్తం 63 ప్యాకెట్లలోని గోల్డ్ దాదాపు రూ.2కోట్ల 20లక్షల విలువైన గోల్డ్‌ను విశాల్ దొంగతనం చేశాడు.



వికారాబాద్ నవంబర్ 01(ప్రజాక్షేత్రం):

వికారాబాద్ మణప్పురం గోల్డ్ లోన్ దొంగను పోలీసులు పట్టుకున్నారు. వికారాబాద్ మణప్పురం గోల్డ్‌లోన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్‌నే బంగారాన్ని దోచేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శుక్రవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మణప్పురం గోల్డ్‌లోన్ వికారాబాద్ బ్రాంచ్‌లో కస్టమర్లు దాచిన బంగారు వస్తువులు కనిపించడం లేదని అడిట్ అధికారులు గుర్తించారు. వికారాబాద్ మణప్పురం గోల్డ్‌లోన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్‌పై అనుమానంతో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విశాల్‌కు జలసాలతో పాటు ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం అలవాటుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బీదర్ జిల్లా అవురద్ తాలుకా అనంతపురం గ్రామానికి చెందిన విశాల్ 2023నుంచి వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్‌గా విశాల్ పని చేస్తున్నాడు. వికారాబాద్ మణప్పురం గోల్డ్ లోన్ బ్రాంచ్‌లో తన బంధువులు... స్నేహితుల పేరుతో ఫేక్ ఐడిలు సృష్టించి లోన్ తీసుకున్నట్లుగా తన ఖాతాలోకి మేనేజర్ విశాల్ డబ్బు పంపుకున్నాడు. మొత్తం 63 ప్యాకెట్లలోని గోల్డ్ దాదాపు రూ.2కోట్ల 20లక్షల విలువైన గోల్డ్‌ను విశాల్ దొంగతనం చేశాడు. విశాల్‌ను అదుపులోకి తీసుకొని తన ఇంట్లో తనిఖీలు చేయగా 83గ్రాముల బంగారం, 10లక్షల నగదు స్వాధీ నం చేసుకొని ప్రత్యేక టీం అదుపులోకి తీసుకుంది. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని పోలీసులు స్పష్టం చేశారు. నిందితుడు విశాల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## తెలంగాణ సచివాలయం వద్ద భద్రతను చేపట్టిన టీజీఎస్పీఎఫ్



హైదరాబాద్, నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ సచివాలయంలో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) భద్రతను చేపట్టింది. సచివాలయ భద్రతకు ఎస్‌పిఎఫ్‌కు చెందిన మొత్తం 214 మంది సిబ్బంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గేట్ల వద్ద సాయుధ గార్డు విధులు నిర్వహించేందుకు, ఇతర ప్రాంతాల్లో గస్తీ నిర్వహించేందుకు, అంతర్గత నిఘాను నిర్వహించడానికి ప్రభుత్వం ఎస్పీఎస్ సిబ్బందిని కేటాయించింది. ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవిదాస్ నేతృత్వంలో భద్రతా సిబ్బంది లాంఛనంగా విధుల్లో చేరే ముందు సచివాలయం ఆవరణలో పూజలు నిర్వహించారు. ప్రారంభంలో, సచివాలయం తెరిచిన తర్వాత ఎస్పీఎస్ భద్రతను నిర్వహించింది. అయితే గతేడాది ఏప్రిల్ 25న తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ)కి భద్రత నిర్వహణను బదిలీ చేశారు. ఆగస్టు 5న, భద్రత, అగ్నిమాపక రక్షణ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణను అందించి, ఎస్‌పిఎఫ్‌కి భద్రతను తిరిగి ఇవ్వాలని డీజీపీ సిఫార్సు చేశారు. ఈ సిఫార్సుపై చర్య తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసుల నుండి భద్రతా బాధ్యతలను తీసుకోవాలని ఎస్పీఎస్ ను ఆదేశించింది.

## హలో మాదిగ.. ఛలో తుక్కుగూడా

- నవంబర్ 6న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభ
- ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరు
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ



చేవెళ్ల నవంబర్ 01(ప్రజాక్షేత్రం):

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఈనెల 6న జరిగే మాదిగల మహా ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. తుక్కుగూడలోని శ్రీకాళహస్తి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు సభ విజవంతం చేయడానికి కార్యాచరణ చేపట్టాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రతి మండలం నుండి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# శాంతిని నెలకొల్పటంలో పీస్ కమిటీ సభ్యుల పాత్ర కీలకం

హైదరాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ నగరంలో శాంతిని నెలకొల్పటంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కీలక రోల్ పోషిస్తున్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నగరంలోని అన్ని జోన్ల నుంచి వచ్చిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీవీ ఆనంద్ చర్చించారు. ఇటీవల నగరంలో జరిగిన సున్నిత, మతపరమైన సమస్యలపై పరస్పరంగా చర్చించడానికి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించడానికి, స్థానిక పోలీసులకు సహకరించాలని కోరారు. హైదరాబాద్ ఖ్యాతిని కాపాడేందుకు పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. పీస్ వెల్ఫేర్ కమిటీలో యువతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హైదరాబాద్ సిటీ పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే పండుగలను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని కోరారు. సమాజంలోని సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలించడానికి, ప్రజల్లో సామరస్య భావం, ఐక్యత నెలకొల్పే విధంగా కమ్యూనిటీ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తామని కమిటీ ప్రతిజ్ఞ చేసింది. పీస్ వెల్ఫేర్ కమిటీ, పోలీసుల మధ్య సత్సంబంధాలు





మెరుగుపరుచుకోవాలని అన్నారు, ఏదైనా శాంతి భద్రతల సమస్య వచ్చినప్పుడు ఈ పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల ద్వారా సమస్యను సులువుగా పరిష్కరించవచ్చని తెలిపారు. వివిధ మత సమూహాల మధ్య అవగాహన, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అలాగే శాంతిని నెలకొల్పటానికి నివారణ చర్యలో భాగంగా పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సమాజంలో ఉద్రిక్తతలను పెంచే తప్పుడు సమాచారం, పుకార్లతో జరిగే ప్రభావాలపై అవగాహన పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ మధ్య నగరంలో కొంతమంది వ్యక్తుల చెడు చేష్టలతో కలిగిన దుష్పరిణామాలపై, పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఖండించారు. కార్యక్రమంలో విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్, అడిషనల్ సీపీ, %ాడూ%, హైదరాబాద్, సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పీ. విశ్వ ప్రసాద్, ఐపీఎస్ అడిషనల్ సీపీ , ట్రాఫిక్, హైదరాబాద్ సిటీఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్ డీసీపీ, స్పెషల్ బ్రాంచ్ హైదరాబాద్ సిటీ, కమిటీ వైస్ చైర్మన్ స్నేహ మెహ్రా, ఐపీఎస్, డీసీపీ సౌత్ జోన్, హైదరాబాద్ సిటీ, కమిటీ కోఆర్డినేటర్ నగరంలోని %ాడూ%, ట్రాఫిక్, %ాదీ%, టాస్క్‌ఫోర్స్, హెడ్ క్వార్టర్స్, ట్రైనింగ్, SMIT, హైదరాబాద్ సిటీ డీసీపీలు, కిషన్ శర్మ, సెంట్రల్ పీస్, వెల్ఫేర్ కమిటీ జనరల్ సెక్రటరీ, హాఫీజ్ ముజాఫర్ హుస్సేన్, ఇతర ఆఫీస్ బేరర్లు, సుమారు 350 శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసుకున్న కరెంటు తీగలు

- ఆకుల కోసం చెట్టు ఎక్కి తిరిగిరాని లోకాలకు...
- చెట్టు పైన కరెంటు తీగలకు ఆనుకొని పిట్టలాగా పోయిన ప్రాణం

మొయినాబాద్ నవంబర్ 01 (ప్రజాక్షేత్రం):

మొయినాబాద్ మండల కేంద్రంలోని కనకమామిడి గ్రామ సమీపములో బిజాపూర్ హైవే పక్కన ఉన్న మర్రి చెట్టు పైకి ఎక్కి నిండు ప్రాణం కోల్పోయిన వ్యక్తి. శుక్రవారం దాదాపుగా సమయం మధ్యాహ్నం 2 గంటలకు కనకమామిడి గ్రామ నివాసి అయిన శివ శంకర్ మర్రి చెట్టు పైన ప్రాణాలు కోల్పోయి పడి ఉండటం పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది. శివ కుమారుడు ఉమామహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం తన తండ్రి అయిన శివశంకర్ వయస్సు 45 సం, కూలి పని చేసుకుంటూ కనక మామిడి గ్రామ శివారులో కరెంటు షాక్ తగిలి చనిపోయాడు అని పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదుదారు వాళ్ల తల్లి




దండ్రులు 15 సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువుకి హిమాయత్ నగర్ నుండి కనకమామిడి గ్రామానికి వచ్చి ఇక్కడే నివసిస్తున్నారు అని తెలిపారు. అయితే శుక్రవారం నాడు ఉదయం పిర్యాదుదారు మరియు అతని తల్లి వారి పనికి వెళ్లిపోయాక, సమయం 1:30 గంటలకి అతని తండ్రికి కనకమామిడి గ్రామ శివారులోని అయాన్ కాలేజీ గేట్ ఎదురుగ ఉన్న మర్రి చెట్టు దగ్గర కరెంటు షాక్ తగిలి చనిపోయాడు అని తెలిసిన వారు కాల్ చేసి చెప్పినారు. అక్కడికి వెళ్లి చుట్టు పక్కల వారి సహాయంతో అతని తండ్రిని కిందకి దింపి చూస్తే అతని చేతిలో మర్రి ఆకులు ఉన్నాయని , అతని తండ్రి మర్రి ఆకుల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు షాక్ తగిలి చనిపోయాడు అని తెలిపారు.ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్..

- 15 రోజుల పాటు బూత్ కమిటీల నియామకం

ప్రజాక్షేత్రం తెలంగాణ బ్యూరో:

సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. బూత్ స్థాయి నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడి వరకు ఎన్నికల ప్రక్రియ ద్వారా నియామకం జరగనుంది. అందులో భాగంగా పార్టీ ఈ కసరత్తును ముమ్మరం చేసింది. హైకమాండ్ ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు బూత్ కమిటీల నియామకం పూర్తిచేయాలని భావిస్తోంది. నవంబర్ 27న రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించాలని ప్లాన్ చేస్తోంది. అలాగే వచ్చే నెలలో జిల్లాస్థాయి కార్యశాలలు ఏర్పాటు చేయాలని చూస్తోంది. అలా అయితేనే పార్టీని బలోపేతం చేయొచ్చని నిర్ణయం తీసుకుంది. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే జాతీయ, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారులను హైకమాండ్ నియమించింది. డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర అధ్యక్ష పదవికి, జనవరిలో జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగే అవకాశముంది.బీజేపీ.. రాష్ట్ర అధ్యక్షుడితో పాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో నెలకొంది. అయితే తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే ముఖ్య నేతలంతా లాబీయింగ్ చేస్తున్నారు. వాస్తవానికి లోక్‌సభ ఎన్నికల కంటే ముందే జాతీయ అధ్యక్షుడి పదవీకాలం ముగిసింది. కానీ ఎలక్షన్ నేపథ్యంలో పొడిగించారు. ప్రస్తుతం పార్టీ.. ప్రధానంగా మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలపై దృష్టిసారిస్తోంది. వాటితో పాటు సంస్థాగత ఎన్నికలపైనా దృష్టి పెడుతోంది. దీనికోసం జాతీయ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌ను హైకమాండ్ నియమించింది. అలాగే రాష్ట్రానికి సంబంధించి



సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణను నియమించింది. జాతీయ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభంకావడంతో పార్టీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ అన్ని రాష్ట్రాలను చుట్టేస్తున్నారు. సంస్థాగత ఎన్నికలపై నిర్వహించే సమావేశాల్లో పాల్గొని దిశానిర్దేశం చేస్తున్నారు. తెలంగాణ సంస్థాగత ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లలో యెండల లక్ష్మీనారాయణ నిమగ్నమయ్యారు. ఇటీవలే ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 16 నుంచి 30వరకు బూత్ కమిటీలను పూర్తి చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బూత్ కమిటీలు పూర్తయిన తరువాత ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో అధిష్టానం సమావేశం కానుం ది. ఈ సమావేశంలో మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలపై మార్గ నిర్దేశం చేయనున్నట్లు సమాచారం. సంస్థాగత ఎన్నికల ప్రక్రి యలో భాగంగా నవంబర్ 21న జాతీయ, 27న రాష్ట్ర, డిసెంబ ర్ 20న జిల్లాస్థాయిలో కార్యశాలలను నిర్వహించనున్నారు. మండల, జిల్లా కమిటీల నిర్మాణం పూర్తయ్యాక రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభంకానుంది. డిసెంబర్ చివరికల్లా అన్ని రాష్ట్రాల అధ్యక్షుల నియామకం పూర్తవుతుందని సమాచారం. ఆ తరువాత జనవరిలో జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణ ఘటన

- మైనర్ బాలికపై నలుగురు మైనర్ల లైంగికదాడి

వికారాబాద్,నవంబర్1ప్రజాక్షేత్రం:

వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఎనిమిదో తరగతి చదవుతున్న 13 ఏళ్ల బాలికపై 4గురు మైనర్లు లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ముబావంగా ఉన్న బాలికను తల్లిదండ్రులు ప్రశ్నించడంతో జరిగిన ఘోరాన్ని వివరించింది.

దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసు లు నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

## జారండ్ ఎన్నికల మేనిఫెస్టో పై కసరత్తు..

- డిప్యూటీ సీఎం భట్టి, కేసీ వేణుగోపాల్ కీలక చర్చలు



జారండ్ నవంబర్ 01(ప్రజాక్షేత్రం):

మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ జారండ్ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్లలో ఒకరైన కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. పలు ప్రచార కార్యక్రమాలు, పార్టీ కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. జారండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి వ్యూహం.. విడుదల చేయాల్సిన మేనిఫెస్టో పై శుక్రవారం సాయంత్రం రాంచీలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఎన్నికల ఇంచార్జ్ భట్టి విక్రమార్క, జారండ్ పీసీసీ అధ్యక్షుడు కేశవ్ మహతో కమలేష్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు గులాం అహమద్ మీర్ సాబ్, గౌరవ్ , బి కే హరిప్రసాద్, ఎలక్షన్ ఇన్చార్జి రామేశ్వర రావు తదితరులు మేనిఫెస్టోలో పొందుపర్చాల్సిన అంశాలపై కీలక చర్చలు జరిపారు.ఇక మహారాష్ట్రలో నవంబర్ 20వ తేదీన సింగిల్ ఫేజ్‌లో ఎన్నికలు జరగనుండగా.. జార?ండ్‌కు మాత్రం రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 13, 20 తేదీల్లో ఆ రాష్ట్రానికి ఎన్నికలు జరగనున్నాయి. కాగా, ఇటీవల జరిగిన హర్యానా, జమ్ము కాశ్మీర్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణ ఎన్నికల ఫలితాలు రిపీట్ అయ్యేలా కాంగ్రెస్ కూటమి వ్యూహాలు రచిస్తోంది.

## విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధం..



చేవెళ్ల నవంబర్ 01(ప్రజాక్షేత్రం):


చేవెళ్ల మండలం కందవాడ గ్రామ నిరుపేద కుటుంబం శ్రీనివాస్ డ్రైవర్ పనిచేస్తున్నాడు రోజు మాదిరిగానే ఉదయం తన క్యాబ్ తీసుకొని వెళ్ళాడు. సాయంత్రం విద్యుత్ షార్ట్ జరిగింది అని చుట్టూ ప్రక్కల వాలు తెలుపగ వెళ్ళేలోపు ఇంట్లోని వైర్ మొత్తం కాలిపోయింది. సర్క్యూట్ కారణంగా శ్రీనివాస్ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారుగా రూ.రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. షార్ట్ సర్క్యూట్‌తో గురువారం రాత్రి 8 గంటల సమయంలో ఒక్కసారిగా వైరు కాలుతుండగా గమనించి గ్రామంలోని ఆఫీస్ కు ఫోన్ చేయగా ఫోన్ లేపడం లేదని గ్రహించి చుట్టూ ప్రక్కల వాలు స్పందించి భాస్కర్ అనే యువకుడు మండుతున్న వైర్లని కట్ చేసాడు అప్పటికే ఇంట్లోవున్న టి వి, విలువైన వస్తువులు పూర్తిగా దహనం అయ్యాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం చుట్టుముట్టాయి. క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైంది. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. ఆపరేటర్ అశోక్ ని వివరణ కోరగా నాకెవ్వరు ఫోన్ చేయలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఏదైనా ఉంటే ఏ ఈ తో మాట్లాకోండి అని బాధ్యత రహితంగా మాట్లాడారు.



## విజయ్‌తో రష్మిక దీపావళి..

# పిక్స్ తీసిన తమ్ముడు

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న మధ్య ప్రేమాయణం నడుస్తుందని ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ మధ్య ముంబైలో ఇద్దరూ వెంటవెంటనే కనిపించారు. ఆ తర్వాత మాల్దీవ్స్ లో ఉన్నట్లు పిక్స్ ను వేర్వేరుగా పోస్ట్ చేశారు. దీంతో వారిద్దరూ డేటింగ్ లో ఉన్నారని అంతా ఫిక్స్ అయిపోయారు. కానీ తమ మధ్య ఏం లేదని పలుమార్లు రష్మిక, విజయ్ క్లారిటీ ఇచ్చినా.. రూమర్స్ మాత్రం వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో విజయ్, రష్మిక డేటింగ్ రూమర్స్ పై చర్చ నడుస్తోంది. అందుకు కారణం దీపావళి సెలబ్రేషన్స్. విజయ్ దేవరకొండ ఇంట్లోనే రష్మిక దివాలీ సెలబ్రేట్ చేసుకున్నారు! ఆ విషయాన్ని ఆమెనే తెలిపారు. కర్ణాటకకు చెందిన రష్మిక.. కొంతకాలంగా హైదరాబాద్ లో ఉంటున్నారు. అనేక ఫెస్టివల్స్ ను ఇక్కడే జరుపుకుంటున్నారు. ఇప్పుడు దీపావళి స్పెషల్ గా ఫోటోస్ షేర్ చేస్తూ.. నెటిజన్లకు, అభిమానులకు ఫెస్టివల్ విషెస్ తెలిపారు. అయితే అక్కడికి కాసేపటి తర్వాత తన పోస్ట్ కి తానే కామెంట్ పెట్టుకున్నారు రష్మిక మందన్న. ఫోటో క్రెడిట్స్ యంగ్ ఆనంద్ దేవరకొండకు ఇచ్చారు. థ్యాంక్యూ ఆనంద అని తెలిపారు. అదే సమయంలో విజయ్, ఆనంద్ కూడా తమ ఇంట్లో పండుగను జరుపుకున్నారు. కాబట్టి రష్మిక కూడా వాళ్లతోనే జరుపుకున్నారని క్లియర్ గా అర్థమవుతుంది. దీంతో నెటిజన్లు.. రష్మిక, విజయ్ ప్రేమలో ఉండటం నిజమేనని చెబుతున్నారు. ఇంట్లో కూడా చెప్పేసినట్టు ఉన్నారని అంటున్నారు. దాంతోపాటు గతంలో ఆనంద్ దేవరకొండ మూవీ ఈవెంట్ లో జరిగిన సంఘటనను గుర్తు చేసుకుంటున్నారు. ఆ కార్యక్రమానికి గెస్ట్ కు వచ్చిన రష్మికకు ఆనంద్.. ఏదో టిపికల్ క్వశ్చన్ అడిగారు. దీంతో ఆమె.. నన్నే స్పాట్ లో పెడతావా.. నేను ఫ్యామిలీ అని అన్నారు. అప్పుడే అంతా ఆనంద్, రష్మిక మధ్య బాండింగ్ చూసి దేవరకొండ ఇంటికి కోడలుగా రష్మిక వెళ్లడం ఖరారైందని అనుకున్నారు. ఇప్పుడు ఆనందే పిక్స్ తీశారని రష్మిక చెప్పడంతో అంతా ఫిక్స్ అయిపోతున్నారు. మరి ఫ్యూచర్ లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.



# పొట్టి నిక్కరులో కీర్తి.. స్టన్నింగ్ గ్లామర్

సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ సోషల్ మీడియాలో ఈమధ్య తన గ్లామర్ తో ఊహించని షాక్ ఇస్తోంది. ఫెరారీ వరల్డ్ యాసిలాండ్‌లో రోలర్ కోస్టర్ రైడ్‌ను ఆనందిస్తూ కనిపించారు. ఈ ఫోటోలో కీర్తి, గ్రీన్ షర్ట్, వైట్ షార్ట్ లో స్టైలిష్‌గా నిలబడి, కూల్ సన్‌గ్లాసెస్, బేస్‌బాల్ క్యాప్‌తో మరింత ఆకర్షణీయంగా కనిపించారు. ఆమె ఎంతో ఆనందంతో ఫ్యాన్స్‌తో ఈ లుక్ ని షేర్ చేసుకున్నారు.. ఒక రోలర్ కోస్టర్ రైడ్ ఎలా ఉంటుందో ఇదే చూడండి!" అంటూ క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ ఫోటో నెట్‌జన్లను ఆకట్టుకుంది. ఇందులో ఆమె వేసుకున్న గ్రీన్ జాకెట్, తెలుపు షార్ట్, మరియు రంగులైన షూస్ ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కాంబినేషన్ ఆమె మోడర్న్ యూత్ స్టైల్స్‌కు ప్రతీకగా నిలిచింది. ఇక బాలీవుడ్ కు వెళ్లిన అనంతరం కీర్తి గ్లామర్ విషయంలో సరికొత్తగా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. కీర్తి సురేష్ ప్రస్తుతం దక్షిణాది సినిమాలే కాకుండా, బాలీవుడ్ వైపు కూడా అడుగులు వేస్తూ తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరుచుకుంటున్నారు. ఆమె చేతిలో ప్రస్తుతం తమిళంలో మూడు సినిమాలు, హిందీలో ఒక సినిమా చేస్తోంది. తమిళంలో విజయ్ నటించిన తెరికి సినిమాను హిందీలో రీమేక్ చేస్తూ, కీర్తిని కథానాయకిగా తీసుకున్నారు. కీర్తి సురేష్‌కి ఇన్‌స్టాగ్రామ్‌లో పెద్ద సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె ఫోటోలు ఎప్పటికప్పుడు అభిమానులను కట్టిపడేసే విధంగా ఉంటాయి. ఈ మధ్యకాలంలో ఫిట్‌నెస్, స్టైల్ మీద మరింత దృష్టి పెట్టిన కీర్తి, తన లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఇటీవలే ఆమె జిమ్ లో వర్కౌట్ ఫోటోలు కూడా పోస్ట్ చేయడం ద్వారా ఫిట్‌నెస్‌పై తన పట్టుదలను చాటారు. ఈ ఫోటో ద్వారా కీర్తి సురేష్ తన జీవితం నుండి చిన్న చిన్న సంతోషాలను పంచుకుంటూ తన అభిమానులతో కూడా అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.




# కమ్ముల కుబేర.. టీజర్ వచ్చేది ఎప్పుడంటే..

జాతీయ అవార్డు విజేత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జు న, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా మూవీ కుబేర మూవీ పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నఊ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక సినిమాకు సంబంధించిన తాజా పోస్ట ర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. అలాగే టీజర్ అప్డే ట్ కూడా ఇచ్చేశారు. పోస్టర్‌లో మూడు ప్రధాన పాత్రల మధ్యనున్న వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ ఆకట్టుకునే విజు వల్స్‌ను పొందుపరిచారు. ఈ చిత్రానికి సంబంధించిన టాకీ భాగం పూర్తికాగా, ప్రస్తుతం పాటల చిత్రీకరణ చివరి దశలో ఉంది. దీని తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనుల ను వేగవంతం చేస్తూ మూవీని విడుదలకు సిద్ధం చేస్తు న్నారు. కుబేర సినిమా కు సంబం ధిం చిన లుక్ పోస్టర్లు, గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను అలరించాయి. దీపావళి కానుకగా విడుద లైన తాజా పోస్టర్‌లో ధనుష్, నాగార్జు న, రష్మిక పాత్రల మధ్య భిన్న భిన్న జీవిత సన్ని వేశాలను చూపించారు. పోస్టర్‌లో నాగార్జున ధనవంతుడిగా కూల్ కాన్ఫిడెన్స్‌తో కని పిస్తుంటే, ధనుష్ పేదరికంలో ఉన్నా తనలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాడు. మరో వైపు,




రష్మిక ఏదో బాధలో ఉన్నట్లు పోస్టర్‌లో హైలెట్ అవుతోంది. కుబేరలో శేఖర్ కమ్ముల ఒక కొత్త కాన్సెప్ట్‌ను ఎంచుకొని, ప్రధాన పాత్రలను గాఢమైన కథాంశాలతో చూపించబోతున్నారని ఈ పోస్టర్ చెబుతోంది. అయితే, సినిమా గురించి మరింత లోతుగా చూపించబోతున్న టీజర్ నవంబర్ 15న విడుదల కానుంది. ఈ టీజర్‌లో ప్రధాన పాత్రల నేపథ్యాలు, కథాంశానికి సంబంధించిన అంశాలు మరింత వివరంగా అందించనున్నట్లు సమా చారం. కుబేర సినిమా ప్రపంచ స్థాయి నిర్మాణ విలువల తో రూపొందుతోంది. ప్రముఖ నటుడు జిమ్ సార్బ్ కూడా ఇందులో కీలక పాత్రలో కనిపించనున్నాడు. సునీ ల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి మరియు అమీగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది ఒక భారీ బడ్జెట్ చిత్రం కావడంతో కుబేర పాన్ ఇండియా స్థాయిలో తమిళ, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సిని మా గురించి ఇప్పటికే అంచనాలు భారీగా పెరిగాయి. టీజర్ విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ద్వారా శేఖర్ కమ్ముల కొత్త ప్రయోగాన్ని చేయబోతున్నారని, ప్రతి పాత్రలోని విభిన్నతను ఎంతో ఆహ్లాదకరంగా ప్రేక్షకులకు అందించబోతున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## విజయ్, రజినీ రికార్డు బ్రేక్

# చేసిన శివ కార్తికేయన్



కోలీవుడ్‌కు చెందిన హీరోల్లో కొంత మందికి మాత్రమే తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. అందులో యంగ్ హీరో శివకార్తికేయన్ ఒకరు. ఈ మధ్య కాలంలోనే స్టార్‌గా ఎదిగిపోయిన అతడు.. 'వరుణ్ డాక్టర్', 'డాన్' వంటి చిత్రాలతో తెలుగులోనూ విజయాలు అందుకున్నాడు. అయితే, ఆ తర్వాత పలు చిత్రాలను చేసినా మెప్పించలేక పోయాడు. ఈ పరిస్థితుల్లో శివ కార్తికేయన్ నటించిన చిత్రమే 'అమరన్'. మేజర్ ముకుంద్ వరదరాజన్ బయోపిక్‌గా తెరకెక్కిన 'అమరన్' సినిమాను రాజ్‌కుమార్ పెరియస్వామి తెరకెక్కించారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. అందుకు అనుగుణంగానే శివ కార్తికేయన్ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన వరల్డ్ వైడ్‌గా ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. దీనికి ఆరంభంలోనే తమిళంతో పాటు తెలుగులోనూ మంచి మౌత్ టాక్ కూడా లభించింది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన 'అమరన్' సినిమాకు టాక్‌కు తగ్గట్లుగానే మొదటి రోజు అదిరిపోయే స్పందన లభించింది. దీంతో ఈ చిత్రానికి రూ. 34 కోట్లకు పైగా వసూళ్లు సొంతం అయ్యాయి. అందులో తమిళనాడులోనే రూ. 17.70 కోట్లు, తెలుగు రాష్ట్రాల్లో రూ. 4.50 కోట్లు ఇతర ప్రాంతాల్లో రూ. 2.80 కోట్లు, ఓవర్సీస్‌లో రూ. 9 కోట్లు రాబట్టింది. దీంతో శివ కార్తికేయన్ కెరీర్‌లోనే టాప్ మూవీల్లో ఒకటిగా ఇది నిలిచింది. ఎమోషనల్ కాన్సెప్టుతో రూపొందిన 'అమరన్' సినిమాకు అన్ని ఏరియాల కంటే తమిళనాడులో ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. ముఖ్యంగా ఈ సినిమా విడుదల రోజు బుక్ మై షోలో ఒక గంట వ్యవధిలోనే అత్యధిక టికెట్లు అమ్ము డుపోయిన చిత్రాల లిస్టులో టాప్ ప్లేస్‌కు చేరుకుంది. ఈ క్రమంలోనే తమిళ స్టార్ హీరో విజయ్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' రికార్డ్‌ను బ్రేక్ చేసింది. విజయ్ నటించిన 'ది గోట్' మూవీకి ఒక గంటలో 32.16 వేల టికెట్స్ అమ్ముడుపోగా.. 'అమరన్' సినిమా టికెట్స్ గంటలో 32.57 వేలు ఫినిష్ అయిపోయాయి. ఈ లిస్టులో సూపర్ స్టార్ రజనీకాంత్ 'వేట్టయన్' 31.86 వేల టికెట్స్ అమ్మకంతో మూడో స్థానంలో, కమల్ హాసన్ 'భారతీయుడు 2' సినిమా 25.78 వేలతో నాలుగో స్థానంలో నిలిచాయి. అలా మీడియం రేంజ్ హీరో స్టార్ హీరోల రికార్డులను కొట్టేసినట్లైంది. ఇక, శివ కార్తికేయన్ – రాజ్‌కుమార్ పెరియస్వామి కాంబినేషన్‌లో రూపొందిన 'అమరన్' సినిమాను రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా బ్యానర్లపై కమల్ హాసన్, మహేంద్రన్, వివేక్‌లు నిర్మించారు. ఇందులో సాయి పల్లవి హీరోయిన్‌గా చేయగా.. భువన్ అరోరా, రాహుల్ బోస్, శ్రీ కుమార్ తదితరులు నటించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ ఇచ్చాడు.

# బాలయ్య షోలో పవన్ ఫ్లాప్ మూవీ ప్రస్తావన

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ.. ప్రస్తుతం కెరీర్ లో పీక్ స్టేజ్ లో ఉన్నారనే చెప్పాలి. అటు సినిమాలు.. ఇటు రాజకీయాలు.. అన్నింటా దూసుకెళు తున్నారు. అదే సమయంలో అన్ స్టాపబుల్ షోతో సందడి చేస్తున్నారు. ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న ఆ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా మూడు సీజన్స్ పూర్తి చేసుకుంది. ఇప్పుడు నాలుగో సీజన్ స్ట్రీమింగ్ అవుతోంది. దీపావళి కానుకగా రెండో ఎపిసోడ్ అందుబాటులోకి వచ్చింది. సీజన్-4 సెకెండ్ ఎపిసోడ్ లో లక్కీ భాస్కర్ టీమ్ సందడి చేసింది. ఆ మూవీ హీరో దుల్కర్ సల్మాన్, హీరోయిన్ మీనాక్షీ చౌదరి, డైరెక్టర్ వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ గెస్టులుగా వచ్చారు. షోలో భాగంగా ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు. ఆ సమయంలో నాగవంశీని పలు ప్రశ్నలు అడిగిన బాలయ్య.. చివర్లో మీ జీవితంలో అన్ స్టాపబుల్ మూమెంట్ ఏంటని క్వశ్చన్ చేశారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. '2018లో హైలీ యాంటిసిపేటెడ్ ఫిల్మ్ పెద్ద ఫ్లాప్ అయింది. దాని తర్వాత ఎక్కడికి వెళ్తున్నాం? ఏంటి అది? అని టెన్షన్ పడ్డాను. ఆ సమయంలో త్రివిక్రమ్ గారే రెండు నెలల్లో బయటకు వచ్చి మళ్ళీ రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్స్ ఇచ్చారు. అదొక్కటే జర్క్ తప్ప లైఫ్ లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది దాలేదు సర్" అని నాగవంశీ తెలిపారు. కానీ ఆ ఫ్లాఫ్ గా మారిన సినిమా పేరును మాత్రం నాగ వంశీ ప్రస్తావించలేదు. దీంతో బాలయ్య వెంటనే అజ్ఞాతవాసి అని తెలిపారు. అజ్ఞాతవాసి నుంచి అల వైకుంఠపురంలో అన్ స్టాపబుల్ జర్నీ అని కొనియాడారు. అయితే అజ్ఞాతవాసి మూవీని నిర్మించిన హారిక అండ్ హాసిని సంస్థ అధినేత చినబాబుకు నాగవంశీ కొడుకు వరుస అవుతారు. ఇద్దరూ కలిపి సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థను కూడా స్టార్ట్ చేసి అనేక సినిమాలు తెరకెక్కించారు. కానీ హారిక




అండ్ హాసిని సంస్థకు అజ్ఞాతవాసి రూపంలో పెద్ద డిజాస్టర్ ఎదురైంది. 2018 సంక్రాంతి కానుకగా వచ్చిన ఆ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయ్యి ఫ్లాప్ గా నిలిచింది. అప్పుడు బాలయ్య కూడా జైసింహా మూవీతో వచ్చారు. అజ్ఞాతవాసి డిజాస్టర్ కావడం ఆయనకు బాగా కలిసి వచ్చింది. జైసింహకు పాజిటివ్ రివ్యూస్ రాకపోయినా.. సంక్రాంతి సీజన్ కావడం వల్ల బాక్సాఫీస్ వద్ద వసూళ్ల విషయంలో సేఫ్ అయ్యారు. ఇప్పుడు ఆయన హోస్ట్ చేసిన షోలో అజ్ఞాతవాసి ప్రస్తావన రావడం గమనార్హం.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330